# బంధాలు అనుబంధాలు



రాజ్యలక్ష్మి కొలాస్కర్

కీచుమన్న పెద్ద శబ్దంతో, అంతకంటె పెద్ద కుదుపుతో రైలు ఆగింది. రైలువేగం తగ్గటం కూడా గమనించకుండా ఆలోచనల్లో మునిగి తేలుతున్న స్వాతి రైలు కుదుపుకి ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది. తెరవగానే కాజీపేట అన్న అక్షరాలు కన్పించాయి. గుండెకి హత్తుకుని పెట్టుకున్న స్కూల్ బాగ్ తీసుకుని గబగబ దిగిపోయింది. స్టేషను బయటికి నడిచి రిక్షా ఎక్కింది మళ్ళీ అదే ఆలోచనల పరంపర రిక్షావాడు "దిగమ్మా!" అనేవరకు.

ఇంటిముందు గుమిగూడిన జనం ఇంట్లోనుండి విన్పిస్తున్న ఏడుపులు వారని చెప్పకనే చెప్పాయి. జనాన్ని తోసుకుని లోపలికి ఎలా వెళ్ళిందో! నిశ్చలంగా నేలపై పడుకునివున్న రఘుపతిని చూస్తూనే వేళ్ళ పట్టుతప్పి బాగ్ కిందపడిపోయింది. జవసత్వాలుడిగిన దానిలా మోకాళ్ళపై కూలబడిపోయింది. రైలులో వున్నంతసేపూ గుండెల్లో గుసగుసలాడుతున్న దుఃఖం గట్టు తెంచుకుంది. "డాడీ డాడీ" అంటూ హృదయ విదారకంగా విలపించసాగింది.

చుట్టూవున్న జనంలోంచి ఒక్కసారి మాటలు కలకలం బయలుదేరాయి.

"ఒక్క రెండు గంటలు ముందొచ్చినట్లయితే కనీసం ఆఖరిచూపైనా దక్కేది"

"ఆ పిల్ల పేరే కలవరిస్తూ ప్రాణం విడిచారు పాపం. ఎంత కొట్టుకుపోయాడో జీవుడు లోపల వుండలేక పైకిపోలేక"

"ఎవరికెంత ప్రాప్తమో అంతే! కనీసం కూతురైనా వచ్చింది ఆవిడ ఎలాగూరాదు ఇంక జరగవలసిన కార్యక్రమమేదో త్వరగా చూస్తే మంచిది. ఎంతసేపు అలా పెట్టుకూర్చుంటారు?"

శారీరక బాధకి మానసిక వేదన తోడయింది మో! నిర్జీవమైన రఘుపతి ముఖంలో బాధా వీచికలు స్పష్టంగా కన్పిస్తున్నాయి రఘుపతి ముసలి తల్లి కన్నుపోయేలా ఏడుస్తోంది. ఏడుస్తూనే ఏమేమో మాట్లాడుకుంటోంది "ఆ రోగమేదో నాకు రాకూడదా! నిన్ను తల్చుకుని కళ్ళి కళ్ళి ఏడవమని ఆ దేవుడు నన్ను వదలేసి నిన్ను తీసుకుపోయాడు" ఇంకా ఏదేదో!

తమ్ముడి కొడుకు ముఖం మీదేసుకుని ఒక మూలగా కూర్చున్నాడు నిశ్శబ్దంగా ఏడుస్తూ! చెల్లెలు రాధ అన్న శరీరం మీద వాలిపోయి వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఆమెభర్త దహన సంస్కారాలకి ఏర్పాట్లు చూస్తున్నాడు.

చుట్టూవున్న జనంలోంచి ఎవరో అన్నారు. "రాధమ్మా! నువ్వయినా ఆ పిల్లని తియ్యి. ఎప్పుడు తిందో, ఎక్కడ్నించి వచ్చిందో, ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లిపోతోంది. పోయినవాళ్ళకోసం వున్నవాళ్ళని కూడా పోగొట్టుకుంటామా ఏంటి?"

రాధ ఏడుస్తూనే స్వాతిని దగ్గరకు తీసుకుంది. "రాధత్తా" అని ఆమె ఒళ్ళోవాలి మళ్ళీ బావురుమంది

* * *

కూర్చున్నా, నించున్నా పడుకొన్నా స్వాతిని తండ్రి జ్ఞాపకాలు వెంటాడుతున్నాయి కళ్ళముందు ఏవేవో దృశ్యాలు కనపడుతున్నాయి కొన్ని మసక మసగ్గా మరికొన్ని అతిస్పష్టంగా.

నాలుగేళ్ళ చిన్ని స్వాతి పరిగెత్తుకుంటూ వచ్చి పేపరు చదువుకుంటున్న తండ్రి ఒళ్ళో ముఖం దాచేసుకుంది ఆవెనక తరుముకుంటూ వచ్చింది మాలతి "ఏది అది? దాన్నిలా ఇవ్వండి. ప్రతి చిన్న విషయానికి మొండితనంతో నా ప్రాణం తీస్తోంది"

"నువ్వుండు మాలా! మున్నూ! ఏమయిందమ్మా? మమ్మీ ఎందుకు నిన్ను కోప్పడ్తోంది?"

తండ్రి ఒళ్ళోవున్న ధీమాతో ధైర్యంగా చెప్పేసింది. "డాడీ! నేను అమ్మతో స్నానం చేయించుకోను నువ్వే చేయించు అమ్మ నా కళ్ళల్లో సోపు వేసుంది"

నవ్వుతూ కూతుర్ని ముద్దుపెట్టుకున్నాడు. "అలాగేనమ్మా! పద"

మాలతి గయ్యిమంది "ప్రతిదానికీ మీరు దాన్నిలా నెత్తినెక్కించుకుంటారు మీరు ఆఫీసుకెళ్ళిన దగ్గర్నుంచి దీని అల్లరి భరించలేక నా ప్రాణం పోతోంది ఒక్కటేసి బాత్‌రూమ్‌లోకి పంపించక పదమ్మా అని బయల్దేరారు"

"మాలా! ఎందుకూ హైరానపడిపోతావు? చిన్నపిల్లలకి నెమ్మదిగా చెప్తే వింటారుగాని, అరిచి, కొడ్తే మొండిదేరిపోతారు" ఓన్సి స్వాతి తల్లివంక గర్వంగా చూసి తండ్రితో బాత్‌రూమ్‌లోకి నడిచింది దాదాపు ప్రతిరోజూ స్నానం దగ్గిరా తిండిదగ్గరా, నిద్రపోవటం దగ్గరా ఇంచుమించు ఇదే సీక్వెన్సు

మరో దృశ్యం సాయంత్రం ఆఫీసునుండి ఇంటికి రాగానే ఏడుస్తూ వచ్చి రఘుపతి కాళ్ళకి చుట్టుకుంది స్వాతి "ఏంటి సోనూ? ఏమయింది? ఎందుకు ఏడుస్తున్నావు? ఎత్తుకుని పాలబుగ్గలు తుడుస్తూ ప్రేమగా అడిగాడు

"మమ్మీ కొట్టింది నువ్వు మమ్మీని కొట్టు. వెక్కుతూ చెప్పింది స్వాతి.

"ఎందుకు కొట్టిందమ్మా?"

"నేను నంబర్స్ రాయలేదుగా అందుకని"

**జీవిత చరమాంకంలో వున్నాను. నా చిన్నారి స్వాతిని ఒక్కసారి కళ్ళారా చూసుకోవాలన్న తపన మినహా నాకు మరే కోరికలు లేవు. ఈ చిన్ని కోరిక తీర్చకుండా నన్నెందుకిలా హింసిస్తున్నావు? ఈ ఒక్క కోరిక తీర్చ**

స్వాతి కళ్ళు తుడుస్తూ అనునయంగా అన్నాడు.

"మున్నా నువ్వు మంచి పాపవేగా?"

తలాడించింది స్వాతి.

"మరి మంచి పాపలు అమ్మ మాట వినొద్దూ?"

మళ్ళీ తలాడించింది.

"మరి నువు విన్లేదుగా! వెళ్ళి మమ్మీకి సారీ చెప్పి ముద్దు పెట్టు"

భయంగా చూసింది.

"భగవాలేదు నేనున్నానుగా!" అభయం ఇచ్చాడు రఘుపతి మాలతి దగ్గరికి తీసుకెళ్ళి ఉంచాడు స్వాతిని. అడుగులో అడుగేసుకుంటూ వెళ్ళి ముద్దు పెట్టబోయిన స్వాతిని విసురుగా తోసేసింది మాలతి "నీగోడి ముద్దులు నాకేం అక్ఖర్లేదు పో! చెప్పిన మాట వినవుగాని వెధవేషాలేస్తావు అక్షరాలు రాయొద్దు అంకెలు వెయ్యొద్దు అడుక్కు తిందువుగాని కోపంతో ఒళ్ళు మరిచిపోయింది

మాలతి తోపుకి పడబోయిన కూతుర్ని గబుక్కున పట్టుకున్నాడు తీవ్రంగా అన్నాడు మాలతీ జంతువులా ప్రవర్తించకు ఎవళ్ళ రాత ఎలావుంటుందో అలా జరుగుతుంది అది అడుక్కునే తింటుందో అడిగిన వాళ్ళకి లేదనకుండా పెడుతుందో నీకూ తెలియదు నాకు తెలియదు నువ్విలా రిట్టి కొట్టి దాని ప్రాణం తీస్తే దానికి చదువంటేనే అసహ్యం వేస్తుంది అదమాత్రం ఖాయంగా తెలుసు నాకు"

స్వాతిని తీసుకుని పిల్లల పార్కుకెళ్ళాడు. స్వాతి తన ఏడుపు మర్చిపోయి కిలకిల నవ్వుతూ అడుకునే వరకూ ఆడించి ఇంటికి తీస్కెళ్ళాడు

ఎంతసేపట్నుంచీ రక్తం కాల్తూయి కట్టామో! చెక్కిళ్ళ నుండి జారే ముత్యాలతో జాకెట్టు తడవడం కూడా తెలియడం లేదు స్వాతికి. భోజనానికి పిలద్దామని వచ్చిన రాధకి స్వాతిని చూసి గుండెలు పిండేసినట్టయింది మొసలావిడ మంచం పట్టింది. అంటే ఈ ప్రపంచమే పట్టనట్టు ఒక మూల కూర్చుంటున్నారు. అనుక్షణం వీళ్ళని కని పెట్టుకుని తనుంటుంటే పదహేనేళ్ళ స్వాతి ఓదార్చేవాళ్ళు లేక ఒంటరిగా ఎలా ఏడ్చి పోతోందో!

అతి మృదువుగా కన్ను తుడిచి స్వాతి తలని గుండెకానుచ్చుకుంది. వచ్చిన పని మర్చిపోయి ఎంతోసేపు కూర్చుండిపోయింది ఆఖరికి లాలనగా అడిగింది "స్వాతి! నీ వెక్కెక్కి ఏడుస్తున్నావో తెలుసుకోవాలని ఎంత ప్రయత్నించానూ! అమ్మ నిన్ను కూడా దాచేసిందమ్మా? మొన్న ఎలా వచ్చావు?

స్వాతి నెమ్మదిగా చెప్ప నారంభించింది



నోట్లోంచి మాటలు ప్రవాహంలా బయటకొస్తుంటే మనసు కొంచెం శాంతి పొందుతుంది

"రాధత్తా! నాలుగు రోజుల క్రిందటి వరకు నాకు క్లియర్‌గా ఏం తెలియదు. అసలు డాడీకి హెల్త్ పాడవటం మొదలయి చాలా నెలలయింది. స్కూలు వున్నన్నాళ్ళు నాకు తెలిసేది కాదు. పరీక్షలయి సెలవు లిచ్చాక కొంచెం కొంచెం అర్థమయ్యేది. డాడీ అస్తమానం పడుకోవటానికి ప్రయత్నించేవారు. మాట మాటకి ఆఫీసునుంచి సెలవు తీసుకునేవారు. నాతో ఎప్పుడూ హుషారుగా కబుర్లు కథలు చెప్పేడాడీ డల్‌గా వుండేవారు. దాదాపు ప్రతిరోజూ హాస్పిటల్‌కి వెళ్ళటం నేను ఎంత అడిగినా నాకు స్పష్టంగా చెప్పేవారు కాదు. ఇంతలోకి స్కూల్ మొదలయింది. తరువాత కొన్నాళ్ళకే డాడీని హాస్పిటల్లో అడ్మిట్ చేశారు. మమ్మీ నన్ను హాస్పిటల్‌కి తీస్కెళ్ళేది కాదు. డాడీ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో వున్నారని, పూర్తిగా విశ్రాంతి కావాలని, ఎవరితోనూ ఎక్కువ మాట్లాడకూడదని నేను వెళ్తే త్వరగా నయముకాదని చెప్పేది. ఒకరోజు నన్ను వేరే స్కూలుకి తీస్కెళ్ళింది. అక్కడ హాస్టల్లో జాయిన్ చేసింది. తను పూర్తిగా డాడీ దగ్గరే హాస్పిటల్లో వుండాలట. నన్ను పదిహేను రోజుల కోసారి వచ్చి చూస్తానని చెప్పింది. నాకు తరువాత తెల్సింది మేట్రన్‌కి తను తప్ప ఇంకెవరొచ్చినా నన్ను చూడనివ్వద్దని చెప్పిందట. అన్నట్టుగానే రెండు ఆదివారాలకోసారి వచ్చి నాతో ఒక గంట కూర్చుని వెళ్ళిపోయేది.

మాకు పతి వారం లైబ్రరీ పీరియడ్ వుంటుంది. క్రిందటి శుక్రవారం లైబ్రరీకి మామూలుగా మా క్లాసుకు వెళ్ళాము. అక్కడ రాక్‌లో ఒక మేగజైన్ మీద మమ్మీ డాడీ ఫొటోలు కనిపించాయి. వెంటనే వెళ్ళి అది చూశాను. నీకు చూపిస్తానుండు."

స్వాతి లేచి, తనబాగ్‌లో భద్రంగా పెట్టుకున్న పుస్తకం తెచ్చి రాధ చేతికిచ్చింది. రాధ చదువుతుంటే ఆమె భుజం మీదుగా తనూ మరోసారి చదవసాగింది. ఆ మీద ఫొటోలున్నాయి. కింద ఇలా వుంది. "కేన్సర్‌తో బాధపడుతూ మరణ శయ్యపైవున్న తండ్రి నుండి కుమార్తెను వేరు చేసిన భార్య. వివరాలకు ఇరవై ఎనిమిదవ పేజీ చూడండి." త్వరత్వరగా పేజీలు తిప్పింది.

ఫొటోలో వున్న వ్యక్తి పేరు రఘుపతి. ఇతడు మాలిగ్నెంట్ కాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఇతనికి కాన్సర్ అని తెలియగానే భార్య మాలతి విడాకులు తీసుకుంది. ఒక్కసారి కూతుర్ని చూపించమని దీనంగా ఎంత వేడుకున్నా, ఈమే కాన్సర్ అంటు వ్యాధి అన్న మిషతో అతని కోరిక తీర్చ నిరాకరించింది. భార్యను అతి దీనంగా వేడుకుంటూ తన ప్లీడరుచేత ఈయన వ్రాయించిన ఉత్తరం కాపీని లాయరుగారు మా ప్రతినిధికి అందజేశారు.

ప్రియమైన మాలా!


జీవిత చరమాంకంలో వున్నాను. నా చిన్నారి స్వాతిని ఒక్కసారి కళ్ళారా చూసుకోవాలన్న తపన మినహా నాకు మరే కోరికలూ లేవు. ఈ చిన్ని కోరిక తీర్చకుండా నన్నెందుకిలా హింసిస్తున్నావు? ఒకరోజు నా స్వాతితో తనివితీరా కబుర్లు చెప్పకపోతే పిచ్చెక్కిపోయేది. అలాంటిది దాన్ని చూసి ఆరు నెలలవుతోంది. ఈ వేదన ముందు శరీరంలో నెప్పులన్నీ దిగదుడుపు అనిపిస్తున్నాయి.

మాలా! స్వాతి పుట్టినప్పటి సంఘటనలు అప్పుడే మర్చిపోయావా? ఆనాడు నేను నిజాన్ని నీకు చెప్పి విడిచిపెట్టేసి పోతే ఏమయిపోయేదానివి? నిన్ను దెప్పటం నా ఉద్దేశ్యం కాదు. కనీసం ఆనాటి ఉపకారానికి ప్రతిగా ఈ చిన్ని ఉపకారం చెయ్యి మాలా! స్వాతిని నేను ముట్టుకోను. దూరంనుంచే చూసి సంతృప్తిపడతాను.

మాలా ఒకనాటి భర్తగావద్దు. సాటి మనిషిగా నాకీ సాయం చెయ్యి. భగవంతుడు నీకు మేలు చేస్తాడు. రఘుపతి.

పై ఉత్తరానికి కూడా ఆమె మౌనమే సమాధానంకాగా రఘుపతి తల్లిదండ్రులు మాలతికి కోర్టు ఉత్తర్వు నిప్పించారు. అది అందిన మరునాటికే ఆమె ఇల్లు విడిచి ఎక్కడికో వెళ్ళిపోయింది.

సుమతి సావిత్రి వంటి స్త్రీలు జన్మించిన మన దేశంలోనే మాలతివంటి స్త్రీలూ వున్నారు. మానవత్వం లేని మాలతివంటి స్త్రీలు స్త్రీ జాతికే తీరని కళంకాలు.



వందుంటే


"ఏమోయ్! ఓ వంద రూపాయలుంటే అప్పిస్తావ్..." అడిగాడు కిరణ్.

"అసలు నువు అప్పు అడగని రోజు ఏదో చెప్తావా?" విసుగ్గా అన్నాడు విశ్వం.

"ఓ...ఫస్ట్.." అన్నాడు కిరణ్.

-బి. వి. ఎస్. బాబు (తెనాలి)

వీక్షు తాగకు




ఇది చదవగానే ఏం చెయ్యాలో తోచలేదు రాధత్తా! డాడీని చూడాలనే కోరిక నిమిష నిమిషానికీ పెరిగిపోయింది. ఒకవైపు హాస్టలు నుంచి తప్పించుకుని ఒక్కదాన్ని రాగలనా అని భయం మరోవైపు డాడీని ఎలాగైనా చూడాలి అని పట్టుదల. ఒకరోజంతా ఇలాగే గడిచిపోయింది. చివరికి మమ్మీ ఇన్ని నెలలుగా ఇస్తున్న పాకెట్ మనీ ఇక మా రూమ్మేటు దగ్గర ఉన్న డబ్బు దొంగతనంగా తీసేసుకు, చాలా కష్టంమీద స్కూలు నుంచి బయటపడి వచ్చేసరికి డాడీ నాతో మాట్లాడనైనా లేదు" వెక్కి వెక్కి ఏడవసాగింది స్వాతి. రాధ పరిస్థితీ అలాగే వుంది. కొంత సేపటికి తనంతట తనే స్థిమితపడి అడిగింది.

"రాధత్తా! ఆ వుత్తరంలో ఒక వాక్యం నాకు అర్థం కాలేదు. నేను పుట్టినప్పుడు ఏం జరిగింది? నాకు చెప్పవా?"



## ఏమవుతాం?

"ఒరేయ్ మనం పెద్ద చదువులు చదువుకుని పెద్దయ్యాక ఏమవుతాం" అడిగాడు బంటి, శీనుని.

"నిరుద్యోగులం..." తక్కున చెప్పాడు శీను.

-కె. సుజాత (భువనగిరి)

రాధ కళ్ళు తుడుచుకుంది. నాకూ సరిగా తెలియదమ్మా నానమ్మ చెప్తే వినడమే నువ్వు పుట్టినప్పుడు మీ అమ్మకి ఏదో జబ్బు చేసి కంటి చూపు పోయిందట అప్పుడు డాడీ పడిన అవస్థ వర్ణనాతీతం. అమ్మని ఎంతో మంది డాక్టర్లకి చూపించాడట చివరికి ఢిల్లీ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డాక్టర్లు ఇంగ్లండు తీసికెళ్ళమని చెప్పారట. ఉన్నదంతా తెగనమ్ముకుని, అందినచోటల్లా అప్పులు చేసి చివరికి ఇంగ్లండ్ తీస్కెళ్ళి మూడునెలలుండి అమ్మకి కళ్ళు బాగు చేయించి తీసుకొచ్చాడు నానమ్మ ఎప్పుడూ ఇక్కడ మా ఇంట్లో వుంచుకుంటానంటే విన్లేదట పసిపిల్లలు వ్యక్తుల్ని గుర్తించటం మొదలెట్టినపుడు మొట్టమొదటిసారిగా వాళ్ళ బుర్రల్లో హత్తుకోవలసిన చిత్రం తల్లిది తండ్రిదీ కావాలనే వాదిం. పసిదానితో గుడ్డి భార్యతో పరాయి దేశంలో ఎలా నెగ్గాలో ఆ భగవంతుడికి తెలియాలి అంటుంది నానమ్మ"

"రాధత్తా ఇంకో మాట చెప్పు డాడీ చని పోబోయే ముందు చాలా బాధపడ్డారా?" అడగలేక అడగలేక అడిగింది

బాధా రాధకి రఘుపతి చివరి రోజులు గుర్తొచ్చాయి. రఘుపతి తెలిసి ఏనాడు ఎవరికీ అపకారం చెయ్యలేదు కాని అతని అవస్థ, పడిన హింస పగవాళ్ళకి కూడావద్దు అన్పిస్తుంది. హాస్పిటల్ నుంచి ఇంటికి వచ్చేశాక స్వాతి మీద ధ్యాస మరీ ఎక్కువయిపోయింది గెడెవ్స్ ఇచ్చిన కలతనిద్రలో ఒక్కోసారి నిద్రలోనే ఏడ్చేవాడు. చివరి చివరికి తనలో తనే మాట్లాడుకునే వాడు.

"రాధ! బావిగార్ని వదలేసి వచ్చావా? తప్పమ్మా! అలా కాకూడదు.

"స్వాతి ఈ వేళ స్కూలు లేదమ్మా! ఏంటి తలనొప్పిగా వుందా! అయ్యో! నా దగ్గరగా రా! మందు రాస్తాను" మందు ఇవ్వటానికి వచ్చిన రాధ చెయ్యి పట్టుకున్నాడు ఓ! నువ్వు రాధవి. స్వాతి ఏది! ఇప్పుడు కన్పించిందిగా! మళ్ళీ ఎక్కడ కెళ్ళిపోయింది? మీరే దాన్ని దాచేస్తున్నారు మాలతే అనుకున్నాను మీరు కూడా శత్రువులై పోయారు వేస్తింకెందుకు? పోతాను స్వాతి! అన్నం తిన్నావామ్మా!

రఘుపతి జ్ఞాపకాలతో రాధ చిన్నగా వణికింది "స్వాతీ! అయిపోయిందేదో అయిపోయింది డాడీ బాగున్నప్పటి రోజుల్నే నీ జ్ఞాపకాల్లో జాగ్రత్తగా దాచుకోమ్మా! పద భోంచేద్దాం!

సాయంత్రం నాలుగ్గంటలవుతోంది తలుపు తట్టిన చప్పుడుకి రాధ అలసటతో మూసుకున్న కళ్ళని బలవంతంగా తెరిచింది. పక్కకి చూసింది. స్వాతికి మెలకువ రాలేదు. చప్పుడు కాకుండా మెల్లగా లేచి వెళ్ళి తలుపుతీసింది ఎదురుగా మాలతి!!! ఆమె గొంతు నులిపెయ్యాలన్న కోరిక అణచుకోవటానికి శక్తికొద్దీ ప్రయత్నిస్తూ అలాగే గుమ్మానికి అడ్డంగా నిలబడింది.

చివరికి మాలతే నిశ్శబ్దాన్ని చెదరగొట్టింది.

"స్వాతి ఇక్కడికొచ్చిందా?"

ఆమె ప్రశ్న విన్పించుకోకుండా అగ్నిపర్వతంలా పేలింది రాధ

"ఈ గుమ్మంలోకి రావడానికి నీకు సిగ్గు లేదూ? ఏ ముఖం పెట్టుకుని వచ్చావిక్కడికి? చిన్న పువ్వుల్లో పెట్టి పూజించిన మా అన్నయ్య అంపశయ్యమీద సాధనుపాపు నువ్వొకి అదిద్దాలివేనా?".

నా సంసార విషయాలు నీకనవసరం. అడిగిన, ఎళ్ళకి సమాధానం చెప్పు స్వాతి ఇక్కడికొచ్చిందా?"

"నీవు సంసారివా? నీవు నోళ్ళకంటే అన్యాయం. పెళ్ళినాడు చేసిన ప్రమాణాలకి కట్టుబడి వెలుగునీడల్లో త్రికరణశుద్ధిగా తోడుగా వుండేదాన్ని సంసారి భార్య అంటారు నీలా బీదాన్ని వర్జించటానికి మాటలొస్తాన్నాయా? వారు సంపాదించినంతకాలం అంటిపెట్టుకున్నావు. మంచాన పడగానే నిదారిన పోయావు కనీసం చావులో కూడా సంతృప్తి లేకుండా చేసిన దెయ్యానివి నువ్వు నిన్ను...నిన్ను...శివమెత్తిన దానిలా వూగిపోతోంది రాధ ప్రక్కగా వచ్చి నిల్చున్న స్వాతిని చూడనేలేదు కాని మాలతి చూసింది కళ్ళల్లో నిప్పులు కురిపిస్తూ కూతుర్ని అడిగింది.

"స్వాతీ! ఇంత బాధ్యతారహితంగా ప్రవర్తించటాన్ని పావాయినని కుంటున్నావా? చెప్పకుండా పారిపోయి వచ్చేస్తే హెడ్‌మిస్ట్రెస్. నేను ఇంగాదు పడితామన్న జ్ఞానమైనా లేదూ! చూడు! నీ తెలివితక్కువ వల్ల అడ్డమైన వాళ్ళచేత నానా మాటలు పడుతున్నాను నేను"

"మమ్మీ, దయచేసి రాధత్తని అడ్డమైనవాళ్ళు అనొద్దు"

"వాగడం ఆపి ఇంటికి పద" తీక్షణంగా ఆజ్ఞాపించింది.


"నేను రాను". స్వాతి స్థిరంగా అంది;

ఇలాంటి సమాధానం ఆశించని మాలతి స్థాణువయింది. ఏమనాలో తెలియలేదు రెండు నిమిషాలకి గొంతు పెగిలింది

"ఎందుకు రావు?"

"మమ్మీ! కాన్సర్ అంటువ్యాధికాదని నీకు డెఫినిట్‌గా తెలిసేవుండాలి అయినా నీ సౌకర్యం కోసం అంటురోగం అనే వంక పెట్టి డాడీని విడిచేశావు సపోజ్ నాకు నిజంగా చాలా భయంకరమైన రోగం అదీ అంటురోగం వచ్చిందనుకో! ఫరెజ్జాంపుల్ లెప్రసీ. నువ్వేంచేస్తావో! ఫిజికల్‌గా బయట పారేస్తావేమో! అప్పుడు నన్నెవరు

### అభ్యర్థన



చూస్తారు: నానమ్మ రాధ త్తవాళ్ళు అలా దియ్యారు. నీవే చూశావుగా! దాడీని చివరివరకూ ఎలా దగ్గర పెట్టుకున్నారో! నేనిక్కడే వుంటాను.

రాధ స్వాతిని గట్టుక్కున గుండెలకి హత్తుకుంది. పిల్లలు వయసుతో, శారీరకంగానే కాక మానసికంగా కూడా పెరుగుతారని చాలామంది తల్లితండ్రులు గుర్తించరు. ఎంత ఎదిగినా ఇంకా పసిపిల్లలుగానే భావించి ప్రవర్తిస్తుంటారు. స్వాతి మాటలతో ఆమె మనసెంతో ఎంతో తేలిక అయింది. రాధ, మాలతి ఇద్దరూ ఒకేసారి గుర్తించారు. ఇప్పుడు గుర్తించీ ప్రయోజనం లేదు. జరగాల్సిన హాని ఎలాగూ జరిగిపోయింది.

మాలతి చేసేదిలేనట్లు హెల్ప్‌లెస్‌గా వెనుదిరిగింది. అటే నెమ్మదిగా దూరమవుతున్న ఆమె రూపాన్ని చూస్తూ రాధ స్వాతి లాగే నిల్చుండిపోయారు. దూరంగా ఎక్కడ్నించో లౌడ్‌స్పీకర్ లోంచి పాట వినిపిస్తోంది

అనుబంధం ఆత్మీయత అంతా ఒక బూటకం
ఆత్మతృప్తికై మనుషులు ఆడుకునే నాటకం
వింత నాటకం! ❀

---


స్వాతి

"వేళచూడ వెన్నెలాయె
లోనచూడ వెచ్చనాయె
ఎందుకో మరి తెలియదాయె
రేయిమాత్రం గడచిపోదాయె"

ఫోన్‌లో మత్తుగా పాడింది తులసి. మహీధర్ ఉక్కిరిబిక్కిరయ్యాడు. అంత వెచ్చని రాత్రిలో, తనింట్లో ఒంటరిగా తనకోసం ఎదురుచూస్తున్న తులసిని తెల్లారేలోపల చేరుకో గలడా ? ఏమో !....ఆ రాత్రి చాలా పెద్దది ! అంతకంటే గడ్డుది !

మాసపత్రిక మార్చి సంచికలో ప్రారంభమవుతూన్న 'రైల్వే జంక్షన్'
సస్పెన్స్ థ్రిల్లర్ చదవండి.


---


ఆరోగ్యవంతమైన జీవితానికి
ఆరోగ్యకరమైన రక్షణ

జండు
చ్యవనప్రాశ
స్పెషల్

ఆరోగ్యదాయకమైన
శుద్ధమైన
నేతితో
తయారు
చేయబడినది




మీ కుటుంబాన్ని స్వస్థంగా ఉంచండి

3-Brothers/ZCS/Tel/R